విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   శనివారం 3 ఆగస్టు 2024   పేజీలు : 4 వెల : 2.00

# గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి



**వేములవాడ ఆగస్టు 02 ( మన వార్త ప్రతినిధి )**

**–సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన గల్ఫ్ నేతలు** గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం'గల్ఫ్ బోర్డు'ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గల్ఫ్ సంఘాల ప్రతినిధులు శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ భవన్ ఆవరణలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గల్ఫ్ లో చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు స్పష్టమైన జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా ఎన్నారై పాలసీ ప్రవేశపెట్టాలని,రూ.500 కోట్లతో నిధులు విడుదల చేయాలని తెలిపారు.గల్ఫ్ కార్మికులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన లో గల్ఫ్ కార్మికులకు న్యాయం జరిగేలా మంచి పాలసిని ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.త్వరలోనే గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధివిధానాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.గల్ఫ్ సమస్యలను సీఎం తో వివరించడానికి సమావేశం ఏర్పాటు చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్,గల్ఫ్ సంఘాల ప్రతినిధులు దొనికెని కృష్ణ,మంద భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 వేల కోట్లతో

## 8 హై స్పీడ్ రోడ్డు కారిడార్లు



**మన వార్త** దేశంలో ఎనిమిది హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం శుక్రవారం ఆమోదం తెలిపింది. 936 కి.మీ పొడవున రూ.50,665 కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టుల వల్ల దేశంలోని పలు ప్రాంతాలకు అనుసంధానత ఏర్పడి, రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ఈ ప్రాజెక్టుల్లో భాగంగా ఆరు వరుసలతో ఆగ్రా–గ్వాలియర్ నేషనల్ హై స్పీడ్ కారిడార్, నాలుగు వరుసలతో ఖరగ్‌పూర్–మోరెగ్రామ్ నేషనల్ హైస్పీడ్ కారిడార్, ఆరు వరుసలతో తరడ్–దీసా–మెహ్‌సనా–అహ్మదాబాద్ నేషనల్ హైస్పీడ్ కారిడార్, నాలుగు వరుసలతో అయోధ్య రింగ్ రోడ్, నాలుగు వరుసలతో రాయ్‌పూర్–రాంచీ నేషనల్ హైస్పీడ్ కారిడార్, ఆరు వరుసలతో కాన్పూర్ రింగ్ రోడ్‌ను నిర్మిస్తారు.

# నాలుగు రోజుల తర్వాత శిథిలాల నుండి సురక్షితంగా నలుగురు



**మన వార్త** కేరళలోని వాయనాడ్‌లో జులై 30 ఉదయం కొండచరియలు విరిగిపడ్డాయి. ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచినా ఇంకా శిథిలాల నుంచి సజీవంగా ఉన్న వ్యక్తులు బయటకు వస్తున్నారు.వాయనాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్న భారత సైన్యం ఈ రోజు శిథిలాల నుంచి 4 మందిని సజీవంగా కనుగొన్నారు. వీరిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వాయనాడ్‌లోని పడవెట్టి కున్ను ప్రాంతంలో శిథిలాల కింద కూరుకుపోయిన వీరిని భద్రతా సిబ్బంది సురక్షితంగా బయటకు తీసింది. నలుగురిని కాపాడేందుకు అత్యంత జాగ్రత్తగా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. రెస్క్యూ సమయంలో అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (%ూూ౦%) ల్యాండ్ చేయబడింది. అయితే, రెస్క్యూలో రక్షించబడిన ఇద్దరు మహిళల్లో ఒకరికి కాలికి గాయమైంది. ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా..ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 308 మంది మరణించారు. అయితే.. రెస్క్యూలో పాల్గొన్న రెస్క్యూ వర్కర్లు ఇప్పటివరకు 195 మృతదేహాలను మాత్రమే కనుగొన్నారు. మిగిలిన వ్యక్తులవి కొన్ని శరీర భాగాలు మాత్రమే గుర్తించారు. 105 మంది మృతదేహాలలో కొన్ని భాగాలు మాత్రమే లభించాయి. ఆయా భాగాల ఆధారంగా వారి మరణం నిర్ధారించబడింది. 40 బృందాలు సహాయక చర్యల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌తో పాటు 40 రెస్క్యూ వర్కర్ల బృందాలు ప్రజలను రక్షించడంలో నిమగ్నమై ఉన్నాయి. రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రభావవంతంగా చేయడానికి, శోధన ప్రాంతాన్ని 6 వేర్వేరు భాగాలుగా విభజించడం గురించి చర్చ జరుగుతోంది. ఈ ప్రాంతాలలో మొదటిది అట్టమల, అరన్మల. రెండవ ప్రాంతం ముండక్కై, మూడవ ప్రాంతం పుంజరిమట్టం, నాల్గవ ప్రాంతం వెల్లలార్మల గ్రామ రహదారి, ఐదవ ప్రాంతం జీవీహెచ్‌ఎస్‌ఎస్ వెల్లలార్మల. ఆరవది నది దిగువ ప్రాంతంగా విభజించారు.

# ధరణి ఔట్... భూమాత ఇన్..




**మన వార్త** ధరణి రద్దుపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న పలు అంశాలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది.ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. ధరణి స్థానంలో కొత్తగా భూమాత పేరుతో సేవలు అందుబాటులోకి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఎటువంటి వివాదాలు లేని అద్భుత రెవెన్యూ చట్టం దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ చట్టం దేశానికే తలమానికంగా ఉండాలని పలు రాష్ట్రాల రెవెన్యూ విధానాలను పరిశీలిన చేస్తోంది. పలు రాష్ట్రాలలో రెవెన్యూ కోడ్ అమలు తీరుతెన్నులను అధ్యయనం చేయనుందని తెలుస్తోంది. ధరణి దిద్దుబాటు చర్యల్లో భాగంగా పలు ప్రణాళికలను పరిశీలిస్తున్నది. అదేవిధంగా ఉత్తర ప్రదేశ్లో అమలవుతున్న భూములకు సంబంధించిన సింగిల్ తాను కూడా పరిశీలన చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా రాష్ట్రాలల్లో పర్యటించి అక్కడ అమలవుతున్న చట్టాలను, ఆర్వోఆర్ ను, సాఫ్ట్ వేర్ ను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఏయే రాష్ట్రాల్లో ఏయే అంశాలు ప్రామాణికంగా ఉన్నాయో వాటిని క్రోడీకరించి అత్యంత ఉన్నత ప్రమాణాలతో కూడిన కొత్త చట్టంతో పాటు సాఫ్ట్ వేర్, ఆర్వోఆర్లను తీసుకొచ్చేందుకు మరింత సమయం పడుతుందని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# సరూర్ నగర్ సర్కిల్ ఫైవ్ లో భారీ అక్రమ నిర్మాణాలు...



**– పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగష్టు 3, (మనవార్త)**

ఎల్బీనగర్ జోన్ సరూర్ నగర్ లోని సర్కిల్ 5 కోదండరాం నగర్ లో సర్వేనెంబర్ 200 లోని ప్లాట్ నెంబర్ 22 లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మానాలు కొనసాగుతున్నాయి . ఈ అక్రమ నిర్మాణాలలో కొంతమందికి జి ప్లస్ టు అనుమతులు ఉండగా సదరు నిర్మాణదారునికి అధికారుల అండదండలు ఉండడంతో నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు . ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా టౌన్ ప్లానింగ్ అధికారులే భారీగా ముడుపులు తీసుకుంటూ సహకరిస్తున్నారని ఆరోపిస్తున్న స్థానికులు. చిన్నచిన్న పేదల నిర్మాణాల వద్ద ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా జేసీబీలతో నేలమట్టం చేసే ఈ అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనిపించవా అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బడా బాబుల అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాయకుండా, వారిచ్చే ముడుపులకు ఆశపడకుండా కార్పొరేషన్ ఆదాయానికి గండి పడకుండా సహకరించాలని, అక్రమ నిర్మాణాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు.

## న్యాయవాది సురేష్ బాబుకు సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్ట్ 2(పి మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే-ఎమ్మెల్సి పువ్వాడ నాగేశ్వరరావు నివాళు లర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాలోని వట్టికొండ స్వగృహంలో మృతదేహంపై యెర్ర జెండాను, పూలమాలను ఉంచి నివాళు లర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. పువ్వాడ వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల రమేష్, దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## మొక్కలను పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 2 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ16వ వార్డు న్యూ గొల్లగూడెం నందు ఈరోజు వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి మొక్కలను వార్డు మొత్తం మొక్కలు పంచడం జరిగినది ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇంటికి ఒక మొక్కను నాటడం వలన మన వాతావరణం ఎప్పటికీ బాగుంటుంది అని అలాగే ఉష్ణోగ్రతను కూడా అదుపులో ఉంచొచ్చని దీని వలన పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని మొక్క మనకి ప్రాణవాయువుని ఇస్తుందని అలాగే బర్త్డే కానీ ఫంక్షన్లు కానీ జరిగినప్పుడు పూల బొకేల బదులు మొక్కలను బహుమతిగా ఇవ్వాలని ఈ యొక్క సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీదేవి శివకుమారి రాజ్యలక్ష్మి ,ఏఎన్ఎం అనురాధ ఆశ వర్కర్ ప్రశాంతి వర్డు ప్రజలు సర్వేశ్వరరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్

### కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 2( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అన్ని మాదిగ సంఘాలు %వీ.=ూ.ూ%.,మాదిగ సంఘాల జర్నలిస్టు సంఘాలు, మాదిగ జే.ఏ.సి., మాదిగ లాయర్స్ అసోషియేషన్ సంఘాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యస్.సి. వర్గీకరణ తీర్పు పై డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన సమావేశంలో మాదిగ జే.ఏ.సి.డిల్లీ కేంద్రంగా డా. పిడమర్తి.రవి నాయకత్వంలో యస్.సి.వర్గీకరణ సాధనకు ముఖ్యపాత్ర,పోరాట క్రమము,మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.

## వర్గీకరణ తీర్పుతో సంబరాలు జరపుకున్న ఎమ్మార్పీఎస్



**జహీరాబాద్, ఆగష్టు 2( మన వార్త ప్రతినిధి):** గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం అంచెలంచెలుగా ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఉద్యమాలు చేసిన ఫలితంగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ జహీరాబాద్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం గురువారం వెలువరించిన తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పు మాదిగ, ఉపకులాల పోరాట విజయమని, వై నరోత్తం మాజీ ఏస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ లు కొనియాడారు. తీర్పుతో దళితుల్లో ఉన్న అన్ని కులాలకు వారి వారి జనాభా దామాష ప్రకారం సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో అబ్రహం మాదిగ నేతృత్వంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని ప్రధాన రహదారిపై ఉన్న మహనీయులు డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకారాలు అందించిన ఇతర సామాజిక వర్గాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహాబీజేపీ నాయకులు మల్లికార్జున్, మఠం స్వామి, సుధీర్ బండారి, అప్పం శ్రవణ్, సురేష్,ఎంఆర్పిఎస్ జహీరాబాద్ ఇంచార్జి ఉల్లాస్ మాదిగ, అరుంధతి సంగం నాయకులు రాంచందర్, స్వామిదాస్, మోహన్, జె నర్సింహా, జగన్, బండి మోహన్, బబ్లు, ప్రణయ్, కన్నా, విల్సన్, లావణ్య, సూర్య, మైపాల్, చంద్రన్న, సందీప్, హేమానంద్, శివకుమార్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కు సన్మానం



**శంకరవట్నం,ఆగస్టు 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ంకరపట్నం మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన బత్తుల భాస్కర్ ను శుక్రవారం యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మరెన్నో సేవలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట కనకం సాయికుమార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కి ఆహ్వాన పత్రిక అందజేసిన వంగపల్లి అంజయ్య స్వామి



**గజ్వేల్ ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కియాదాద్రి భువనగిరి జిల్లా కాచారం గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కి శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో లోక కల్యాణం కోసం ఈ నెల 9 వ తేదీ శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు,నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వలసిందిగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,వారి తనయుడు ఎన్ సీ సంతోష్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని, అలాగే ఆర్యవైశ్య నాయకులకు అహ్వాన పత్రిక అందజేయడం జరిగింది అని అన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**

**మర్కుక్ ఆగస్ట్ 02 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామలో గురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.గచ్చుబాయి బాలరాజు 15వేల రూపాయలు మరియు చెక్కల చంద్రశేఖర్ 17వేల రూపాయలు ఇరువురికి చెక్కులను అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

## ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి శుక్రవారం గజ్వేల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం అధ్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి, ఈనెల 9 వ తేది న నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ కార్యక్రమానికి, ఆహ్వాన పత్రిక అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు మల్లే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు

## జాలిగామ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**గజ్వేల్ ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామం అంగన్వాడీ 2 లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సెక్రటరీ రూప,ఏం ఎల్ హెచ్ పి స్నేహ,అంగన్వాడీ టీచర్ సునీత తల్లి పాల విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులు తల్లులకు వివరించారు ,శిశువు జన్మించిన ఒక గంట లోపు ముర్రు పాలు తాగించాలని అవి రోగ నిరోధక శక్తికి ఉపయోగ పడతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో ఆశా అరుంధతి,లావణ్య,అంగన్వాడి టీచర్ సునీత,అనితా,ఆయా ఐలవ్వ, తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరం పై ములుగు పోలీసుల దాడి



**-ములుగు ఎస్ఐ విజయ్ కుమార్**

**ములుగు, ఆగస్టు 02 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని క్షీరసాగర్, గ్రామ శివారులోని ఫామ్ హౌస్ లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 67,920/- వేల రూపాయల డబ్బులు, 10 సెల్ ఫోన్లు, 4 మోటర్ సైకిల్లు, 3 కార్లు, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు తెలియపరుస్తూ,మామిడి మహేందర్ రెడ్డి, కొండం రాజేంద్రప్రసాద్, కాశిపాక నారాయణ,చ, సురేష్ కుమార్, బత్తుల శివ దుర్గ ప్రసాద్, నెల్లె పాల నరేష్, పింక రాజేందర్, మునుగుల వినయ్, పెండల యాదగిర, విరు హైదరాబాద్,చేందినా గుర్తించారు ,ఈ పేకాట స్థావరం క్షీరసాగర కి చెందిన బొడ్డు నర్సింలు, బోయినపల్లి కి చెందిన గడ్డం ప్రవీణ్ యాదవ్ లు నిర్వహిస్తున్నట్టుగా పోలీసుల విచారణలో తెలిసింది. వీరిపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది ఈ సందర్భంగా ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. మరియు గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా ములుగు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో జడ్పీటిసి పదవినీ బిజెపి కైవాసం చేసుకుంటుంది



**-చింతల అరుణ్ రెడ్డి**

**ములుగు ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ప్రధానమంత్రి మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్థానిక ఎన్నికలలో బిజెపి కి పట్టం కట్టి గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ములుగు మండల బిజెపి సీనియర్ నాయకులు చింతల అరుణ్ రెడ్డి కోరారు. ములుగు మండలం జడ్పీటిసి ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థిని బారి మెజారిటీతో గెలుపొందడం జరుగుతుందని వ్యక్తం చేశారు టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎలాగైతే బుద్ధి చెప్పారు , అలాగే కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనపై ప్రజలు ఆరు నెలల పాలనలో విసిగిపోయారని రానున్న స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ములుగు మండలం జడ్పీటిసి నీ బిజెపి కైవాసం చేసుకుంటుందని బిజెపి సీనియర్ నాయకులు చింతల అరుణ్ రెడ్డి తెలిపారు.

## మాట నిలపెట్టుకున్న నరేంద్ర మోడీ



**-మందకృష్ణ పోరాటానికి మద్దతుగా నిలిచిన నేటి నరేంద్రుడు**

**-ఉపాధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్**

**గజ్వేల్ ఆగస్టు 2(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ చేరువతో 30ఏళ్ల కల సహకారం చేసిన సందర్భంగా గ్రామ యువకులు ఎస్సీ సభ్యులుతొ కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా పంజాల కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు అనుమతిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ ఆ సమానత్వం కోసం చేసిన 30 ఏళ్ల మందకృష్ణ పోరాటానికి మద్దతుగా నిలిచిన నేటి నరేంద్రుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ,అంబేద్కర్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంది శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు గంగనీ నవీన్ సభ్యులు పంది యాదగిరి పంది రాజు పంది బాలరాజు పంది నరేందర్ గంగని శ్రీకాంత్ , గంగని శ్రీనివాస్ , గంగని వంశీ, పంది ఎల్లం,మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సి వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం



**జమ్మికుంట, ఆగస్టు 02( మన వార్త ప్రతినిధి ):**
న్యాయం గెలిచింది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, స్వాగతిస్తున్నామని వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలు చిరస్మరణీయం అని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య హర్షం వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు వెలుబడిన తర్వాత శుక్రవారం హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాదిగ న్యాయవాదుల సమక్షంలో మిఠాయి పంపించేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొలుగూరి సదయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేసిన పోరాటం వృధా కాలేదని భారత అత్యున్నత న్యాయస్థానం మా పోరాటాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలనే సంకల్పంతో ఎస్సీ వర్గీకరణ పై సంచలనాత్మక తీర్పును ప్రకటించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. మాదిగ న్యాయవాదులుగా మేము గత 15 సంవత్సరము నుండి మందకృష్ణ మాదిగ కు అండగా నిలబడి చలో ఢిల్లీ కార్యక్రమంలో జంతర్ మంతర్ వద్ద మాదిగ న్యాయవాదుల ధర్నాలో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కనకం దేవయ్య, అంద శ్రీనివాసరావు, రమేష్ ఎర్రోళ్ల, బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి,బత్తుల తిరుపతి, ప్రభాకర్ మారపల్లి, సుమిత్ర, ములుగురి విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**శంకరపట్నం,ఆగస్ట్ 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మేకల కొమురయ్య ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కు పంపించి వారి చికిత్స నిమిత్తం రూ.ఒక లక్షా యాభై వేల ఎల్ ఓ సి పత్రాన్ని హైదరాబాదులో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గొడిశాల ప్రవీణ్ ఉన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా మల్లేశం



**జమ్మికుంట, ఆగస్టు 02( మన వార్త ప్రతినిధి):**
సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగ ఆర్ మల్లేష్ బాధ్యతలు చేపట్టారు.ఇంతకముందు ఇతను హుజూర్ నగర్ లో ఉన్నత శ్రేణి కార్యదర్శిగా విధులు నిర్వహించారు.ఇక్కడ పనిచేసిన కార్యదర్శి రెడ్డి నాయక్ బదిలీపై వెళ్ళగా నూతనకార్యదర్శిగా మల్లేశం బాధ్యతలు చేపట్టారు. నూతన కార్యదర్శికి రైతులు,వ్యాపారస్తులు పుష్ప గుచ్చాలు అందించారు.సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ పూర్వ అనుభవంతో వృత్తిరీత్యా ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.

## బొల్లారం పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ అయిన సర్పంచ్లను పరామర్శించిన మాజీ మంత్రి



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని:**
తిరుమలగిరి బొల్లారం పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ పైన సర్పంచ్ లను మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరును తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం పరుచుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేశాకే సర్పంచుల సమస్యలన్నీ పరిష్కరించాకే ఎన్నికలకు వెళ్లాలని సర్పంచుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడేందుకు వెళ్తున్న వారిని అక్రమంగా రెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారని ఆరోపించారు.

## జమ్మికుంట తహశీల్దార్ గా జీ రమేష్ బాబు



**జమ్మికుంట, ఆగస్టు 03( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట తహశీల్దార్ గా జీ రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఇంతక ముందు గంగాధర లో విధులు నిర్వహించారు. జమ్మికుంటలో పనిచేసిన తహసిల్దార్ విజయ బదిలీపై వెళ్ళగా నూతన తహశీల్దార్ గా రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్ కు సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తసిల్దార్ మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ వృత్తిరీత్యా ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.ప్రజలు సమస్య ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనం డీకొని ఇద్దరికి గాయాలు

**శంకరపట్నం,ఆగస్ట్ 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం వంకాయగూడెం శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తుంది, ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ కు చెందిన ఇద్దరు యువతీ యువకులు హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వస్తుండగా వంకాయగూడెం శివారులో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి, ఈ ఘటనలో యువతి కాలుకు తీవ్ర ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనం డీకొని ఇద్దరికి గాయాలుగాయాలు కాగా యువకునికి స్వల్ప గాయాలయ్యాయి,యువతి ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ తెలుపగా, టిప్పర్ ను ఓవర్టేక్ చేయబోయి ఆర్టీసీ డ్రైవర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు,గాయాలైన యువతి యువకున్ని 108 అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**శంకరపట్నం,ఆగస్ట్ 02( మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల భాస్కర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్ లను శుక్రవారం. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట తిరుపతిరెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షారుక్,బొంతల శ్రీనివాస్,సీనియర్ నాయకులు పంజాల వెంకటేశం, గాజుల శ్రీనివాస్,చీకట్ల కుమారస్వామి,అడితం కుమార్, గండికోట రవి,ఎర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయల భూములు కబ్జా



**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**
**వేములవాడ ఆగస్టు 02 ( మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ప్రైవేటు భూములు యదేచ్ఛగా కబ్జాకు గురయ్యాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయంలో నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పేదల భూములను సైతం వదలలేదని పేర్కొన్నారు. కరీంనగర్ శివారు ప్రాంతాల్లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములతో పాటు పేదల భూములు కబ్జా కబ్జా చేశారని ఆరోపించారు. ప్రైవేటు, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన అక్రమార్కులను ప్రభుత్వం వదలదని తెలిపారు. ఎంతటి వారు ఉన్నా చర్యలు తీసుకొని తీరుతుందని పేర్కొన్నారు. భూముల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు.

## మానకొండూర్ నియోజకవర్గానికి 2.27 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు



**శంకరపట్నం,ఆగస్ట్ 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద రెండో విడతగా 2 కోట్ల 27 లక్షల 82 వేల రూపాయలు మంజూరు అయినట్లు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి విడతలో నియోజకవర్గానికి 295 మందికి 56లక్షల 74 వేల రూపాయలు మంజూరు కాగా, రెండో విడతలో 992 మందికి 2కోట్ల 27లక్షల 82వేలను కలుపుకొని ఇప్పటి వరకు మొత్తం 2 కోట్ల 84లక్షల 56 వేల రూపాయల చెక్కులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు.మానకొండూరు మండలంలో 249 మందికి రూ.53,17000, శంకరపట్నం మండలం లో 175 మందికి రూ.39,73,500, తిమ్మాపూర్ మండలంలో 178 మందికి రూ.39,51,500, గన్నేరువరం మండలంలో 76 మందికి రూ.15,79,500, బెజ్జంకి మండలంలో 94 మందికిరూ.24,52,500, ఇల్లంతకుంట మండలంలో 160 మందికి రూ.37,99,500 రూపాయలు విలువచేసే చెక్కులు మంజూరు అయ్యాయని వివరించారు. అలాగే ఇతర నియోజకవర్గాలకు చెందిన 60 మందికి రూ.17,08,500 రూపాయల విలువ చేసే చెక్కులు వచ్చాయని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలాల వారిగా పంపిణీ చేస్తామని, అందరికీ సమాచారం అందించే ప్రక్రియను క్యాంపు కార్యాలయం ద్వారా చేపట్టినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెండింగ్ లో ఉన్న వాటిని కూడా మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# టోల్ రుసుము మినహాయించాలని వినతి



**జహీరాబాద్, ఆగస్టు 2 (మన వార్త ప్రతినిధి):** కార్ రవాణా కు టోల్ రుసుము మినహాయించాలని బిజెపి నాయకులు కంకోల్ టోల్ గేట్ యాజమాన్యానికి వినతి పత్రం ఇచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు కంకోల్ నేషనల్ హైవే టోల్ ప్లాజా యాజమాన్యానికి వినతి పత్రం అందజేయడం జరిగిందని బిజెపి జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ నౌబాద్ జగన్ పేర్కొన్నారు. టోల్ ప్లాజా కు 20 కిలోమీటర్ల మధ్య దూరం లో ఉన్న జహీరాబాద్ నియోజకవర్గం కొన్ని గ్రామాలు వర్తిస్తాయని, సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా నేషనల్ హైవేస్ లా గెజిట్ ప్రకారం ఉచిత ఫోర్ వీలర్, కార్ పాస్ వెంటనే ఇవ్వాలని కోరారు. జహీరాబాద్ పట్టణం లోని హుగ్గెల్లి వై జంక్షన్ నుండి బీదర్ ఎక్స్ రోడ్ వరకు సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, టోల్ ప్లాజా యజమాన్యం నిబంధనలకు అనుగుణం గా క్రేన్, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సి గోదావరి, రాష్ట్ర, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, పట్లోళ్ల విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, ఉపేందర్, వైద్యనాథ్, బంటు విశ్వనాథ్, ఎంజి దుర్గయ్య, సీనియర్ నాయకులు కిష్టన్న, ఆంజనేయులు, మోహన్, పాలింకర్ సంతోష్, అప్పం శ్రవణ్, గోపాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేయించండి సిపిఎం నాయకులు వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 2 (మనవార్త ప్రతినిధి)**
వేపలగడ్డ గ్రామం లో సమస్య లు పాత డ్రైనేజీ లలో చెత్త తీసి బ్లీచింగ్ చల్లాలని, ఎల్ఆర్ఎస్ వెంచర్లలో రోడ్లకి గ్రావెల్ పోసి, గుంతలు పూడ్చాలని, సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని తీర్చాలని, సుజాతనగర్ గ్రామపంచాయతీ చెత్తాచెదారం డంపింగ్ యార్డ్ లో వేయకుండా వాగులో వేస్తున్నారు పశువులు నీళ్లు తాగి జబ్బున పడుతున్నాయి వాగుల నుంచి మార్చాలి అని సీపీఎం పార్టీ వేపలగడ్డ శాఖ అధ్యర్యంలో లో సుజాతానగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ గారి కి వినతిపత్రం ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర శ్రీనివాసరావు, ఉడుగుల శ్రీకాంత్, కొంపెల్లి ఐలయ్య, చిన్నబోయిన గంగయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అన్న కోరిక నెరవేరిన రోజు




**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 మన వార్త ప్రతినిధి అంతోని:**అణగారిన ప్రజల హక్కు పోరాట సమితి ప్రధాన కార్యదర్శి సిఎల్.యాదగిరి మాట్లాడుతూ.దండోరా సంఘీభావ నాయకుడు అమరుడు ప్రజా యుద్ధనౌక పాటల ప్రవక్త గద్దర్ అన్న కోరిక నెరవేరిన రోజు గత 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటం ఉద్యమానికి సహకరించిన ప్రజలకు విద్యావంతులకు మేధావులకు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయం ఒక వైపు అయితే అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని. సీఎం అసెంబ్లీలో చెప్పడం ఆనందాన్ని కలిగించింది. ఇప్పటికీ ప్రకటించిన నోటిఫికేషన్ లో ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు చేస్తామని నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం మూడు దశాబ్ద కాలంగా రాష్ట్రంలో దగ బడిన ఎస్సీలకు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నీతృత్వంలోని ఏడుగురి సభ్యుల ధర్మాసనం వెల్లడించింది. వీరికి సామాజిక విప్లవ వందనాలు తెలుపుతున్నాము సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పుతో సరి అయిన న్యాయం జరిగిందని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు భావిస్తున్నాయి.

